**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 1- మంచి కాపరి

(The Good Shepherd)



సమర్పించినవారు

# 1- మంచి కాపరి

(The Good Shepherd)



# *1-మంచి కాపరి* (The Good Shepherd)

*యోహాను 10:11*

మంచి కాపరులు తమ మందలను కాయును. చిన్నవాటిని గొఱ్ఱెపిల్లలు అందురు. కాపరులు తమ మందలను వేరొక పచ్చికబయలుకు నడిపించునప్పుడు గొఱ్ఱెపిల్లలను మోసికొని పోవుదురు. కాపరులు తమ మందలను ఎంతో ప్రేమించుదురు. విశేషముగా గొఱ్ఱెపిల్లలను ఇంకా ఎక్కువగా ప్రేమించుదురు. ఎందుకనగా గొఱ్ఱెలు తమను గురించి తాము శ్రద్ధ వహించలేవు కనుక కాపరులు ఎల్లప్పుడు వాటిని అంటిపెట్టుకొని ఉందురు. కొన్నిసార్లు క్రూరమృగములు మందలపై దాడి చేయును. అందువలన కాపరులు తమతమ మందలను ఎంతో జాగ్రత్తగా రక్షించుచుందురు. అవసరమైతే వాటికొరకు తమ ప్రాణములను పెట్టుదురు.

యేసు మనకు మంచి కాపరి. ఆయన మనలను అందరిని ప్రేమించుచున్నాడు. మన పాపముల నిమిత్తము ఆయన సిలువలో తన ప్రాణము పెట్టుట ద్వారా మనపట్ల ఆయనకున్న ప్రేమను వెల్లడి పరుచుచున్నాడు. ఆయన మనలనందరిని రక్షించినాడు కనుక మనమందరము పరలోకమునకు వెళ్ళగలిగినవారము.

ఈ సంవత్సరములో మనమందరము ''మంచికాపరి'' యొక్క జన్మదినమును జరుపుకొను సమయములో ఉన్నాము. యేసుబాలుడు ''మంచికాపరిగా'' జన్మించినందులకు మనమందరము ఎంతో సంతోషించవలసియున్నది.

ప్రార్థన

ప్రియ యేసు, మమ్ములనందరిని నీవు ప్రేమించుచున్నావు. మమ్ములను గాయపరచు సమస్తమైన దుష్టశక్తులనుండి రక్షించుము. మేము ఏమైనా తప్పులు చేసిన యెడల మమ్మును దయతో క్షమించి నీతో కూడా పరలోకమునకు మమ్ములను తీసుకొని వెళ్ళుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 10:11

"నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని, మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణము పెట్టును.

# గొఱ్ఱెలు



బైబిల్ గ్రంథములో అతి ప్రాముఖ్యమైనవి గొఱ్ఱెలు. యేసు తాను మంచి కాపరినని తన్ను తానే పిలచుకొన్నాడు, మరియు ఆయనను విశ్వసించు ప్రతిఒక్కరు ఆయన గొఱ్ఱెలని పిలువబడినారు.

గొఱ్ఱెలు సాధుజంతువులుగా ఉండి, అవి ప్రేమతోను, రీవిగాను తమ కాపరిని వెంబడించును. తమ కాపరినుండి సరైన నడిపింపు లేకపోయినయెడల గొఱ్ఱెలు దారితప్పి పోవును.



**కీర్తనలు78:52,53**

52 తర్వాత దేవుడు ఇశ్రాయెలీయులను గొర్రెల
కాపరిలా నడిపించాడు. ఆయన తన ప్రజలను
అరణ్యం లోనికి గొర్రెలను నడిపించినట్లుగా నడి
పించాడు.
53 ఆయన తన ప్రజలను క్షేమంగా నడిపించాడు.
దేవుని ప్రజలు భయపడాల్సింది ఏమీ లేదు. వారి
శత్రువులను దేవుడు ఎర్ర సముద్రంలో ముంచి
వేసాడు.



Translated by CLCI Bible College Nidubrolu